

బక్కరవీందర్
ఎడిటర్
సెల్: 8501919707

తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT








సంపుటి: 1 సంచిక: 132 పేజీలు: 4 ఎడిటర్ : బక్కరవీందర్ ప్రచురణ: హైదరాబాద్ బుధవారం 11 -12-2024 వెల: 5/రూ -




## మంచు ఫైటింగ్స్

- మోహన్‌బాబు మనోజ్
- జల్‌పల్లిలోని నివాసం వద్ద ఉద్రిక్తత
- మైకు లాక్కొని కొట్టిన మోహన్‌బాబు
- ఒక జర్నలిస్టుకు ఫ్రాక్చర్.. పలువురికి గాయాలు
- జర్నలిస్టు సంఘాల ఆగ్రహం.. చర్యలకు డిమాండ్
- మోహన్‌బాబు లైసెన్స్‌డ్ తుపాకీ సీజ్
- నేడు విచారణకు రావాలని నోటీసులు
- ఆస్పత్రిలో చేరిన సీనియర్ నటుడు
- మనోజ్.. నా గుండెలపై తన్నావ్
- కుమారుడిని ఉద్దేశించి మోహన్‌బాబు ఆడియో

సినీ నటుడు మంచు మోహన్‌బాబు కుటుంబంలో రచ్చకెక్కిన ఇంటి గొడవలు మరింత ముదిరి తారస్థాయికి చేరాయి. మోహన్‌బాబు, ఆయన చిన్న కుమారుడు మనోజ్ మధ్య చోటుచేసుకున్న వివాదం మంగళవారం ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది.


2లో

# జమిలిపై ముందుకు!

### ఏకాభిప్రాయం కోసం జేపీసీకి అప్పగించే అవకాశం

### దాని ద్వారానే జమిలిపైప్రజాభిప్రాయ సేకరణ

దేశంలో జమిలి ఎన్నికలను నిర్వహించేందుకు ఉద్దేశించిన బిల్లును ప్రస్తుత శీతాకాల సమావేశాల్లోనే ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. లోక్‌సభ, అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు జరిపే రాజ్యాంగ సవరణ బిల్లును శీతాకాల సమావేశాల్లో ప్రవేశ పెట్టాలని నిర్ణయించామని, గురువారం కేంద్ర క్యాబినెట్‌లో ఈ బిల్లును ఆమోదించవచ్చని అధికార వర్గాలు వెల్లడించాయి. క్యాబినెట్ సమావేశం సాధారణంగా బుధవారం జరగాల్సి ఉండగా ఈసారి గురువారానికి వాయిదా వేశారు. బిల్లు ప్రవేశపెట్టిన తర్వాత లోక్‌సభ, రాజ్యసభలకు చెందిన సంయుక్త కమిటీకి(జేపీసీ) నివేదిస్తారని, వచ్చే బడ్జెట్ సమావేశాల్లో బిల్లు ఆమోదం పొందుతుందని అధికార వర్గాలు తెలిపాయి ఈ మధ్య కాలంలో జేపీసీ వివిధ రాష్ట్రాల అసెంబ్లీ స్పీకర్లను సంప్రదిస్తుందన్నారు.



- జమిలి కోసం రాజ్యాంగానికి ఆరు సవరణలు
- కొన్ని సవరణలకు 2/3 మెజారిటీ అవసరం
- విపక్షం పరోక్ష సహకారం లేకుండా అసాధ్యం
- జేపీసీతో కొన్ని పార్టీలనైనా ఒప్పించాలని వ్యూహం



## సింగరేణి సీఎండీ రేసులో శైలజా రామయ్యర్!

- పోస్టు కోసం పలువురు ఐఏఎస‌ల పోటీ
- ముగియనున్న ఇన్‌చార్జి సీఎండీ బలరామ్ డిప్యుటేషన్
- డిప్యుటేషన్‌ను పొడిగించడానికి కేంద్ర ప్రభుత్వం విముఖం

2లో

## రోజూ రూ.కోటి డ్రిప్ పరికరాలు

- 'ఉద్యాన' రైతులకు 90 రోజులు సబ్సిడీపై అందజేస్తాం
- పరికరాల కోసం రైతుల నుంచి రోజూ దరఖాస్తుల స్వీకరణ
- వచ్చే మార్చికల్లా ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ లక్ష్యం చేరాలి
- వ్యవసాయ, అనుబంధ శాఖల సమీక్షలో మంత్రి తుమ్మల

## పట్టువీడని ఆశాలు

- ఎన్‌హెచ్‌ఎం కార్యాలయం ముట్టడి.. వేతనం 18వేలకు పెంచాలని నిరసనలు
- భారీగా మోహరించి అడ్డుకున్న పోలీసులు
- హైదరాబాద్‌కు రాకుండా అరెస్టులు
- శాంతిభద్రతలకు భంగం కలిగితే ఊరుకోం: మంత్రి దామోదర రాజనర్సింహ
- ఆశాల సమస్యలను పరిష్కరిస్తాం: కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్లు
- మహిళా కమిషన్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు



హైదరాబాద్, డిసెంబర్ సుల్తాన్‌బజార్ : ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వేతనం రూ.18 వేలకు పెంచడంపై ఆశాకార్యకర్తలు పట్టువీడటం లేదు. అరెస్టులు, బెదిరింపులతో ప్రభుత్వం అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నా తమ పోరాటాన్ని ఆపడం లేదు. మంగళవారం మరోసారి వందల మంది ఆశా కార్యకర్తలు హైదరాబాద్ కోఠిలోని ఎన్‌హెచ్‌ఎం కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. తమ వేతనాన్ని పెంచాల్సిందేనని డిమాండ్ చేశారు. సోమవారం ఆశా కార్యాకర్తలపై పోలీసులు చేసిన దాడిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మరోవైపు ఆశాలను అడ్డుకునేందుకు ప్రభుత్వం విశ్వప్రయత్నం చేసింది. వారు హైదరాబాద్‌కు రాకుండా ఎక్కడికక్కడ జిల్లాల్లో అరెస్టులు చేశారు.

# కర్ణాటక మాజీ సీఎం ఎస్ఎం కృష్ణ కన్నుమూత

- గుండెపోటుతో నిద్రలోనే తుదిశ్వాస
- నేడు స్వగ్రామంలో అంత్యక్రియలు
- సెలవు ప్రకటించిన కర్ణాటక ప్రభుత్వం

2లో



బెంగళూరు,: కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్ఎం కృష్ణ(92) మంగళవారం తెల్లవారుజామున కన్నుమూశారు. కర్ణాటక రాజకీయాలలో అత్యంత సీనియర్ నేత అయిన కృష్ణ.. ముఖ్యమంత్రి, గవర్నర్, విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి వంటి కీలకమైన పదవులను చేపట్టారు. వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో ఏడాది నుంచి ఆయన ఇబ్బంది పడుతున్నారు. బెంగళూరులోని సదాశివనగర్‌లో ఉన్న తన నివాసంలో నిద్రిస్తున్న సమయంలో మంగళవారం తెల్లవారుజామున సుమారు 2.30 గంటల సమయంలో గుండెపోటుకు గురయ్యారు.

## పార్లమెంట్‌లో 'సొరోస్' రగడ

- సొరోస్‌తో కాంగ్రెస్ పెద్దలకు సంబంధాలున్నాయి
- దేశాన్ని అస్థిరపర్చడానికి కుట్రలు చేస్తున్నారు
- రాజ్యసభలో కేంద్ర మంత్రి జె.పి.నడ్డా ఆగ్రహం
- ఖండించిన కాంగ్రెస్ నేతలు
- అదానీ అంశంపై చర్చించాలని డిమాండ్

2లో

న్యూఢిల్లీ: కాంగ్రెస్%-%జార్జి సొరోస్ బంధంతోపాటు అదానీ వ్యవహారంపై పార్లమెంట్ ఉభయ సభలు అట్టుడికిపోయాయి. మంగళవారం ఉదయం రాజ్యసభ ప్రారంభం కాగానే విపక్ష సభ్యులు అదానీ అంశాన్ని లేవనెత్తారు.

## వచ్చేదంతా వాట్సప్ గవర్నెన్స్

- పాలనలో మరింతగా సాంకేతికత వినియోగం
- విభాగాల వారీగా రియల్‌టైమ్ డ్యాష్ బోర్డులు
- ఆర్టీజీఎస్‌కు మొత్తం పర్యవేక్షణ బాధ్యతలు
- మరో వెయ్యి సచివాలయాల్లో ఆధార్ సెంటర్లు
- జనవరి 1న జనన, మరణాల నమోదుకు కొత్త పోర్టల్

# వచ్చేదంతా వాట్సప్ గవర్నెన్స్

(మొదటి పేజీ తరువాయి)

అమరావతి: వచ్చేదంతా వాట్సప్ గవర్నెన్స్ అని.. అందుకు అనుగుణంగా అన్ని ప్రభుత్వ శాఖలు సాంకేతికతను విస్తృతంగా వినియోగించుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో సీఎంవో సహా ఆర్టీజీఎస్‌కు చెందిన అధికారులతో సీఎం చంద్రబాబు మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రియల్‌టైమ్‌లో సమాచురాన్ని సేకరించి మిగిలిన శాఖలతో అనుసంధానం కావాలన్నారు. అన్ని శాఖల సమాచారాన్ని ఆర్టీజీఎస్ సమీకృతం చేసి, మొత్తంగా పర్యవేక్షించాల్సి ఉంటుందని చెప్పారు. అంతిమంగా 'వాట్సప్ గవర్నెన్స్' ద్వారా అత్యుత్తమ సేవలు అందించాలున్నారు. ప్రజలు కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకురణ వంటి అన్ని ధ్రువీకరణ పత్రాలు పొందేందుకు వాట్సప్‌ను వేదిక చేసుకునేలా వ్యవస్థను రూపొందించాలన్నారు. ప్రజల వినతులు స్వీకరించేందుకు ఏఐ, డీప్‌టెక్ వంటి టెక్నాలజీ సేవలు వినియోగించుకుని వేగంగా పరిష్కరించాలని సూచించారు.

### సింగరేణి సీఎండీ రేసులో శైలజా రామయ్యర్!

హైదరాబాద్: సింగరేణి సీఎండీ పోస్టు కోసం పలువురు కీలక ఐఏఎస‌లు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ప్రస్తుతం ఇన్‌చార్జి సీఎండీగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎన్.బలరామ్ కేంద్ర సర్వీసులకు చెందిన అధికారి. రాష్ట్రంలో ఆయన డిప్యూటేషన్ కాలం ముగిసిపోవస్తోంది. డిప్యూటేషన్‌ను పొడిగించేందుకు కేంద్ర ప్రభుత్వం సుముఖంగా లేదనే వార్తలు రావడంతో ఆ పోస్టును దక్కించుకోవడానికి పలువురు కీలక ఐఏఎసలు తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. రేసులో సీనియర్ ఐఏఎస్ అధికారి శైల జా రామయ్యర్ ముందు వరుసలో ఉన్నారు. 1997 బ్యాచ్‌కు చెందిన ఆమె సీఎండీ పోస్టును కోరుకుంటున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఆమె చేనేత శాఖ ముఖ్య కార్యదర్శిగా పని చేస్తున్నారు. ఈమెకు కోల్‌బెల్ట్‌పై పూర్తి స్థాయిలో పట్టుంది.

# జమిలిపై ముందుకు!

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: దేశంలో జమిలి ఎన్నికలను నిర్వహించేందుకు ఉద్దేశించిన బిల్లును ప్రస్తుత శీతాకాల సమావేశాల్లోనే ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. లోక్‌సభ, అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు జరిపే రాజ్యాంగ సవరణ బిల్లును శీతాకాల సమావేశాల్లో ప్రవేశ పెట్టాలని నిర్ణయించామని, గురువారం కేంద్ర క్యాబినెట్‌లో ఈ బిల్లును ఆమోదించవచ్చని అధికార వర్గాలు వెల్లడించాయి. క్యాబినెట్ సమావేశం సాధారణంగా బుధవారం జరగాల్సి ఉండగా ఈసారి గురువారానికి వాయిదా వేశారు. బిల్లు ప్రవేశపెట్టిన తర్వాత లోక్‌సభ, రాజ్యసభలకు చెందిన సంయుక్త కమిటీకి(జేపీసీ) నివేదిస్తారని, వచ్చే బడ్జెట్ సమావేశాల్లో బిల్లు ఆమోదం పొందుతుందని అధికార వర్గాలు తెలిపాయి ఈ మధ్య కాలంలో జేపీసీ వివిధ రాష్ట్రాల అసెంబ్లీ స్పీకర్లను సంప్రదిస్తుందన్నారు. బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందిన తర్వాత రాష్ట్రాలకు పంపుతారని, సగానికిపైగా అసెంబ్లీలు ఆమోదించిన తర్వాత అది చట్టరూపం పొందుతుందని అధికార వర్గాలు తెలిపాయి. కాగా, జమిలి ఎన్నికలపై గత ఏడాది సెప్టెంబరులో ఏర్పాటైన రాంనాథ్ కోవింద్ కమిటీ సిఫారసులను కేంద్ర క్యాబినెట్ ఇప్పటికే ఆమోదించింది. కోవింద్ కమిటీకి 47 రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలు తెలిపాయి. 32 పార్టీలు జమిలి ఎన్నికలను సమర్థించాయి. బీజేపీ, బీజేడీ, జేడీయూ, శివసేన వీటిలో ఉన్నాయి. వనరులు ఆదా కావడం, సామాజిక సామరస్యాన్ని కాపాడడం, ఏకకాలంలో దేశం అభివృద్ధి జరగడం దీనివల్ల సాధ్యపడతాయని అవి భావించాయి. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలను ఏకకాలంలో నిర్వహించేందుకు రాజ్యాంగంలోని 83, 172 అధికరణలను సవరించాలని కమిటీ సూచించింది. దీనివల్ల రాష్ట్రపతి, గవర్నర్ రద్దు చేస్తే తప్ప లోక్‌సభ, అసెంబ్లీల పదవీకాలం అయిదేళ్లు స్థిరంగా ఉంటుందని కమిటీ భావించింది. బీజేపీ ఈ ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోలో జమిలి ఎన్నికలను ప్రవేశపెడతామని ప్రజలకు హామీ ఇచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇదే అంశాన్ని పదేపదే ప్రస్తావించారు. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, ఎంఐఎంతో పాటు అనేక పార్టీలు ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించాయి. విషయాన్ని జేపీసీకి నివేదించి ఏకాభిప్రాయం సాధించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అధికార వర్గాలు తెలిపాయి జేపీసీ ఏర్పాటయితే దాని ద్వారా అన్ని పార్టీల ప్రతినిధులు, మేధావులు, సామాన్యుల అభిప్రాయాలను కూడా సేకరించడానికి అవకాశం కలుగుతుంది. ప్రస్తుతం ఉన్న ఎన్నికల విధానాన్ని మార్చడం భారీ సవాళ్లతో కూడుకున్న వ్యవహారం కావడంతో ఏకాభిప్రాయ సాధన తప్పనిసరి అని ప్రభుత్వం భావిస్తోంది. జమిలి ఎన్నికల బిల్లు ఆమోదం పొందితే ఎప్పుడు ఎన్నికలు జరుగుతాన్న విషయం చర్చ జరుగుతోంది. జనగణన, నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది కనుక 2029 వరకు ఈ ఎన్నికలకు సన్నద్ధం కావచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. పరిస్థితులను బట్టి ఈ ఎన్నికల ప్రక్రియను ముందుకు జరపవచ్చునని కూడా చర్చ జరుగుతోంది. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో జమిలి ఎన్నికల గురించి గట్టిగా చెప్పినప్పటికీ ఫలితాలు వచ్చిన తర్వాత బీజేపీ ఈ హామీపై కొన్ని నెలలు చప్పుడు చేయలేదు. కేంద్రంలో సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయలేక మిత్రపక్షాల మీద ఆధారపడే పరిస్థితి ఉండటం, హరియాణా, మహారాష్ట్రలలో లోక్‌సభ ఎన్నికల్లో దెబ్బతిన్న నేపథ్యంలో మళ్లీ అసెంబ్లీ ఎన్నికల్లో నెగ్గి ప్రభుత్వం ఏర్పాటు చేయడమన్నది అనుమానాస్పదం కావడంతో నిజంగానే జమిలి సద్దుమణిగింది. అయితే, మహారాష్ట్ర, హరియాణాల్లో బీజేపీ తిరుగులేని విజయాలు సాధించడం, కాంగ్రెస్ ఆత్మరక్షణలో పడటం, ఎన్డీయే మిత్రపక్షాలన్నీ జమిలి విషయంలో బీజేపీకి దన్నుగా నిలబడిన నేపథ్యంలో సవరణలను ముందుకు తీసుకెళ్లగలమని అధికారపక్షం భావిస్తోంది.

# మంచు ఫైటింగ్స్



హైదరాబాద్: సినీ నటుడు మంచు మోహన్‌బాబు కుటుంబంలో రచ్చకెక్కిన ఇంటి గొడవలు మరింత ముదిరి తారస్థాయికి చేరాయి. మోహన్‌బాబు, ఆయన చిన్న కుమారుడు మనోజ్ మధ్య చోటుచేసుకున్న వివాదం మంగళవారం ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది. జల్‌పల్లిలోని మోహన్‌బాబు నివాసం వద్ద మనోజ్ బౌన్సర్లు, మోహన్‌బాబుకు రక్షణగా ఆయన పెద్ద కుమారుడు విష్ణు నియమించిన బౌన్సర్లకు మధ్య ఘర్షణ జరిగింది. మనోజ్ దంపతులను మోహన్‌బాబు ఇంట్లోకి రానివ్వకపోవడంతో ఆయన గేట్లు బద్దలు కొట్టుకొని లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించడం ఘర్షణను మరింత పెద్దది చేసింది. ఈ క్రమంలో ఇంట్లో నుంచి బయటికి వచ్చిన మోహన్‌బాబు.. మీడియా ప్రతినిధులపై దాడి చేశా రు. ఈ దాడిలో ఓ చానల్ ప్రతినిధికి ఫ్రాక్చర్ కాగా, పులువురికి గాయాలు అయ్యాయి. దీంతో జర్నలిస్టు సంఘాలు మోహన్‌బాబు వైఖరిని తీవ్రంగా ఖండించాయి. ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. కాగా, జల్‌పల్లిలో జరిగిన ఘటనను పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు ఫిల్మ్‌నగర్ పోలీసులు మోహన్‌బాబు, మనోజ్ లైసెన్స్ గన్‌లను స్వాధీనం చేసుకొని, సీజ్ చేశారు. బుధవారం విచారణకు హాజరు కావాలని ఆదేశిస్తూ మోహన్‌బాబుకు రాచకొండ సీపీ నోటీసులు జారీ చేశారు. మోహన్‌బాబు నివాసం వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు మోహన్‌బాబు గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆస్పత్రిలో చేరారు. వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. అంతకుముందు తన కుమారుడు మనోజ్‌ను ఉద్దేశించి మోహన్‌బాబు ఆడియో సందేశాన్ని విడుదల చేశారు. అందులో.. మనోజ్ ప్రవర్తనను తీవ్రంగా తప్పుబట్టారు. భార్య మాటలు విని తప్పుదారి పట్టావంటూ మనోజ్‌ను నిందించారు. ఇంట్లోకి వచ్చే అధికారం, హక్కు మనోజ్‌కు లేవని, తన కష్టార్జితమైన ఆస్తిని తనకు ఇష్టంవచ్చిన వారికి రాసిస్తానని పేర్కొన్నారు.మోహన్‌బాబు పెద్ద కుమారుడు విష్ణు దుబాయ్ నుంచి మంగళవారం ఉదయం హైదరాబాద్‌కు రావడంతో అప్పటిదాకా ఉన్న వివాదం కాస్తా పెద్దదైంది. జల్‌పల్లిలోని నివాసానికి చేరుకున్న విష్ణు.. వస్తూనే తన బౌన్సర్‌లు, తన తండ్రి మోహన్‌బాబు సెక్యూరిటీ సిబ్బందితో కలిసి మనోజ్ బౌన్సర్లను బయటకు వెళ్లగొట్టినట్లు తెలిసింది. ఇంత జరుగుతుంటే మీరేం చేస్తున్నారంటూ బౌన్సర్‌లను ఆయన కొట్టినట్లు సమాచారం. ఈ క్రమంలో విష్ణు, మనోజ్ బౌన్సర్ల మధ్య గొడవ జరిగింది. దాంతో కాసేపు అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఆ తర్వాత మనోజ్‌ను ఆయన భార్య మౌనికను ఇంటి నుంచి బయటకు పంపినట్లు తెలిసింది. ఇందుకు సంబంధించిన వీడియోలు మీడియాలో వైరల్‌గా మారాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనోజ్ దంపతులు తెలంగాణ అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్‌ను కలిసి పరిస్థితిని వివరించారు. తమ కుటుంబానికి న్యాయం చేయాలంటూ అభ్యర్థించారు. తిరిగి రాత్రి 7 గంటల సమయంలో వారు నివాసానికి చేరుకున్నారు. అయితే మనోజ్ దంపతులను ఇంట్లోకి రానివ్వకుండా మోహన్‌బాబు సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకొని గేట్లు మూసివేశారు. దాంతో ఆగ్రహానికి గురైన మనోజ్.. గేట్లు బద్దలు కొట్టే ప్రయత్నం చేశారు. ఇంట్లో తన పిల్లలు ఉన్నారని, వారి కోసం వచ్చానని చెప్పినా సెక్యూరిటీ సిబ్బంది పట్టించుకోలేదు. దాంతో కాసేపు కారులో వేచి చూసిన మనోజ్.. గేట్లను బద్దలు కొట్టుకొని ఇంట్లోకి ప్రవేశించారు. ఈ క్రమంలో అక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది.



# పార్లమెంట్‌లో 'సోరోస్' రగడ


దీనిపై వెంటనే చర్చ చేపట్టాలని డిమాండ్ చేస్తూ నినాదాలతో హోరెత్తించారు. పరిస్థితి ఎంతకీ అదుపులోకి రాకపోవడంతో సభ మధ్యాహ్నం 12 గంటలవరకు వాయిదా పడింది. సభ పునఃప్రారంభమైన తర్వాత కేంద్ర మంత్రి నడ్డా మాట్లాడారు. బిలియనీర్ ఇన్వెస్టర్ జార్జి సోరోస్‌కు, కాంగ్రెస్ పెద్దలకు మధ్య సంబంధాలున్నాయని ఆరోపించారు.వారంతా చేతులు కలిపారని, ఇండియాను అస్థిరపర్చడానికి కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. నడ్డా ఆరోపణలపై కాంగ్రెస్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు ప్రారంభించారు. బీజేపీ సభ్యులు ప్రతిస్పందించారు. సోరోస్‌తో సంబంధాలపై కాంగ్రెస్ సమాధానం చెప్పాలని పట్టుబట్టారు. నడ్డా ఆరోపణలను కాంగ్రెస్ సభ్యుడు ప్రమోద్ తివారీ ఖండించారు. అదానీ పెద్ద ఎత్తున లంచాలు ఇచ్చినట్లు ఆరోపణలు వచ్చాయని, దీనిపై వెంటనే చర్చ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ సమయంలో అధికార, విపక్షాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. నినాదాలు మిన్నంటాయి. దీంతో సభను మరుసటి రోజుకు వాయిదా వేస్తున్నట్లు రాజ్యసభ చైర్మన్ ప్రకటించారు. సోరోస్‌తోపాటు భారతదేశ వ్యతిరేక శక్తులతో కాంగ్రెస్ నాయకులు సంబంధాలు కొనసాగిస్తున్నారని లోక్‌సభలో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ కిరణ్ రిజిజు ఆరోపించం దుమారం రేపింది.

# పట్టువీడని ఆశాలు

హైదరాబాద్‌ని కోఠి ఎన్‌హెచ్‌ఎం కార్యాలయం ఆవరణలోనూ పోలీసులు మోహరించారు. సోమవారం నాటి ఘటన నేపథ్యంలో మంగళవారం ఎక్కువగా మహిళా పోలీసులను మోహరించారు. ఆశాలు రాగానే నిర్బంధించారు. కొందరిని మాత్రమే ఎన్‌హెచ్‌ఎం కమిషనర్ ఆర్వీ కర్ణన్‌ను కలిసేందుకు అవకాశం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షురాలు పీ జయలక్ష్మి మాట్లాడుతూ.. ఆశా వర్కర్లకు రూ.18 వేల వేతనం ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో పొందుపర్చిన హామీలను వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేశారు. తమను ప్రభుత్వం మోసం చేస్తున్నదని, హామీలను అమలుచేయాలని కోరినా నిర్ధాక్షిణ్యంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. పోలీసులు తమతో అసభ్యంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో యూనియన్ ప్రతినిధుల చర్చలు సఫలమైనట్టు జయలక్ష్మి తెలిపారు.ధర్నాకు తరలివచ్చిన ఆశా వర్కర్లు కొందరు రోడ్డుపై బైఠాయించగా వారిని కార్యాలయ ఆవరణకు తరలించేందుకు పోలీసులు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.

## కర్ణాటక మాజీ సీఎం ఎస్ఎం కృష్ణ కన్నుమూత

ఆ తర్వాత కొద్ది సేపటికే ఎస్ఎం కృష్ణ కన్నుమూసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 60 ఏళ్ల పాటు రాజకీయాల్లో కొనసాగిన ఎస్ఎం కృష్ణ వివాదరహితుడిగా పేరొందారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, లోక్‌సభ, రాజ్యసభ సభ్యుడిగా సేవలందించారు. శాసనసభ స్పీకర్‌గాను కొనసాగారు. ఆది నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన ఆయన 2017 మార్చిలో బీజేపీలో చేరారు. అయితే క్రియాశీలకంగా వ్యవహరించలేకపోయారు. 1962లో తొలిసారి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1968, 1971, 1980లో లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1972లో కర్ణాటక విధానపరిషత్ సభ్యుడిగా, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రిగా వ్యవహరించారు.




## పేదల ఆరోగ్యానికి భరోసా సీఎంఆర్ఎఫ్ నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి

నర్సాపూర్ నియోజకవర్గం శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన ఎం.శంకర్ అనారోగ్య రిత్య ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ముఖ్య మంత్రి సహాయానిధికి ధరకాస్తు చేసుకోగా వారికి మంజూరైన ?45,000/బి నలభై ఐదు వేల రూపాయలు గల చెక్కునుఅదే గ్రామానికి చెందిన టీ .సత్యనారాయణకు మంజూరైన ?21,000/బి ఇరవై ఒక్క వేల రూపాయల చెక్కును భాదితుల కుటుంబ సభ్యులకు నర్సాపూర్ పట్టణ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి అందజేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే సునితారెడ్డి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులున్న ప్రతి పేద కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ ఎంతో మేలుజరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రా గౌడ్, రమేష్ గౌడ్ , రాజా రమణ గౌడ్,వెంకట్ రెడ్డి ,గూడూరు యాధాగౌడ్ , దలావత్ రాజు నాయక్, సార రామా గౌడ్, చింత స్వామి , మానయ్య,చంద్రకళ శ్రీశైలం యాదవ్, కుంట లక్ష్మణ్ , సలీం సమీర్ ,సాకేత్ , నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు హాజరుకావడం జరిగింది...

## సీఆర్ఎఫ్ నిరుపేదలకు వరం ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి

**పేదలపాలిట సీఎంఆర్ఎప్ వరమని ఎమ్మెల్యే సునితారెడ్డి పేర్కొన్నారు**



హత్నూర మండలం కొడిప్యాక గ్రామానికి చెందిన వై. మల్లా రెడ్డి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా వారికి మంజూరైన ?60,000/బిఅరవై వేలరూపాయల చెక్కును ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి లబ్ధిదరునికి అందజేశారు ఈ కార్యక్రమంలో హత్నూర మాజీ ఎంపీపీ వావిలాల నర్సింలు,బీఆర్ఎస్ నాయకులు కొన్యాల నరసింహా రెడ్డి, ఆగమయ్య,బాబు యాదవ్ ,సురేష్ గౌడ్ , పూల అర్జున్,తదితరులు పాల్గొన్నారు .

## గుప్త నిధుల కోసం...తవ్వకాలు





మహబూబాబాద్/కొత్తగూడ, డిసెంబర్ 10(డైలీ రిపోర్ట్): కాకతీయుల కాలంలో నుండి నేటి వరకు ప్రసిద్ధిగాంచిన గుడి, గుడి పరిసర ప్రాంతాల్లో అలనాటి కళా సంపద కనిపిస్తే చాలు గుప్త నిధుల కోసం దుండగులు తమదైనా ముద్ర వేసుకుంటూ రెచ్చిపోతున్నారు. రాత్రికి రాత్రే అంబాని కావాలన్న అత్యాశతో వికృత చేష్ఠలు చేస్తూ... గుప్త నిధుల కోసం అన్వేషణ చేస్తున్నారు. తాజాగా మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని గుండంలో నిన్న రాత్రి గుండం శివాలయం శివారు అటవీ ప్రాంతంలో మధ్య రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు గుప్తా నిధుల కోసం జేసీబీ యంత్రం సహాయంతో భారీగా గోతి తీశారు. ఈ నేపథ్యంలో గ్రామస్తుల కదలికలతో జేసీబీ తో సహా పరారైనట్లు స్థానికుల ద్వారా తెలిసింది. గుండంపల్లి గ్రామంలో కాకతీయుల కాలం నాటి పూరతన శివాలం సమీపంలో తిమ్మాపురం క్రాస్ రోడ్ వద్ద నాలుగు రోడ్ల కూడలి సమీపంలో జెసిబి సహాయంతో అర్ధరాత్రి తవ్వకాలు జరపడంతో పలు అనుమానాలకు దారితీస్తున్నాయి. జేసీబీ సహాయంతో తవ్వకాలు జరుపుతున్న సమయంలో శబ్దం రావడంతోనే గుండంపెల్లి గ్రామం చెందిన ఓ... వ్యక్తి చూసి ఈ సమాచారాన్ని గ్రామస్తులకు తెలుపడంతో వెళ్లిసరికి పూజలు నిర్వహించట్లు నిమ్మకాయలు, పసుపు, కుంకుమ నువ్వుల నూనెతో పాటు కొబ్బరి కాయలు ఉన్నట్లు, మా అలికిడి తో కళాచోరులు తప్పించుకున్నారని, కాకతీయుల కళ సంపదను, ధ్వంసం కాకుండా అధికారులు చొరవచూపాలని అన్నారు.

# పరిష్కారం ఎప్పుడు సారూ..

**దశాబ్దాల కాలం.. తిష్టవేసిన సమస్య**

**మండల కేంద్రంలో రైల్వే గేట్ ప్రధాన సమస్య**

**వాహనదారులకు కష్టాలు**

**ఇరువైపులా నిలిచిపోతున్న ట్రాఫిక్**

**ఫ్లై ఓవర్ లేదా ఆర్ యు బి నిర్మించాలని ప్రజల డిమాండ్**





**డైలీ రిపోర్ట్ న్యూస్ / రఘునాథపల్లి:** అక్కడ రైల్వే గేటు పడితే సుమారు చాలా సమయం ఆగాల్సిందే. అత్యవసరంగా వెళ్లే వాహనాలైనా గేటు తీసేవరకూ నిరీక్షించాల్సిందే. ఎంత దూరం నుంచి వచ్చినా, పక్క ప్రాంతం నుంచి వచ్చినా వాహనాలకు బ్రేక్ వేయాల్సిందే. రఘునాథపల్లి మండల కేంద్రం నుండి కంచనపల్లి మరియు ఆపైన గ్రామాలు అనగా గబ్బెట్ట, కోడూర్,కన్నాయిపల్లి,రామన్నగూడెం, బానాజిపేట, శివాజీనగర్, మల్లంపల్లి ప్రజలు వెళ్ళుటకు రైల్వేగేటు వద్ద దశాబ్దాల కాలం నుంచి తిష్టవేసిన సమస్య ఇది. ఇక్కడ అండర్ పాస్ బ్రిడ్జి గానీ, ఫ్లైఓవర్ గానీ నిర్మించాలని పరిసర ప్రాంతాల ప్రజలు ఎప్పటినుండో పాలకులను కోరుతున్నారు.రఘునాథపల్లి 36 గ్రామాలకు కేంద్రంగా ఉండడం జనసాంద్రత పెరగడంతో పాటు వాహనాల సంఖ్య కూడా పెరిగింది. రోజురోజుకూ వాహనాలు పెరుగుతుండడంతో రైల్వే గేటు పడిన సమయంలో భారీగా ట్రాఫిక్ జాం అవుతుంది. గ్రామాల ప్రజలు మరియు రైతులు ఈ మార్గం గుండా రాకపోకలు సాగిస్తుండడంతో నిత్యం రద్దీగా ఉంటుంది. అయితే, రైళ్ల రాకపోకలు సాగించే వేళల్లో కంచనపల్లి గేట్ వద్ద ప్రతీసారి దాదాపు అరగంటకి పైగా రైల్వే గేటు పడుతుంది. దీంతో అటుగా వెళ్లాల్సిన ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. నిత్యం వేలాది మంది ప్రజలు, ఉద్యోగులు కార్యాలయాలకు, వివిధ పనుల నిమిత్తం ఈ మార్గం గుండా ప్రయాణిస్తారు. విద్యార్థులు కళాశాలలు, పాఠశాలలకు వెళ్లేటప్పుడు గేటు పడిందంటే వారు ఆలస్యంగా అక్కడకు చేరుకోవాల్సి వస్తోంది. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు ప్రజలు వెళ్ళే అత్యవసర సమయాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోగులకు సరైన సమయంలో చికిత్స అందక ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడుతుంది. రైల్వే ట్రాక్ వల్ల సమయానికి పాఠశాలలు, కళాశాలలకు వెళ్లలేమని విద్యార్థులు అంటున్నారు..ప్రజా ప్రతినిధులు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భాద్యతగా ప్రజల కోసం పనిచేసే నాయకులు లేకపోవడమే ఈ పరిస్థితికి ముఖ్య కారణం అని ఓటు వేసిన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి కంచనపల్లి గేటు వద్ద అండర్ పాస్ బ్రిడ్జి గానీ ఫ్లైఓవర్ గానీ నిర్మించాలని ప్రజా పాలన ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు.

**ఇబ్బందులు పడుతున్నాం....**

రైల్వే గేటు పడితే అరగంట వరకూ వేచి ఉండాల్సి వస్తోంది. ఆసుపత్రికి వెళ్లాలన్నా ఇబ్బందులకు గురవుతున్నాం. అత్యవసర వైద్య సేవల నిమిత్తం రోగులను తరలించే అంబులెన్స్‌లు సైతం అరగంట పాటు నిలిచిపోవల్సి వస్తోంది. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకుని వెంటనే అండర్ బ్రిడ్జిని నిర్మించాలి.

గ్రామస్తులు..గబ్బెట గ్రామం ట్రాఫిక్‌తో అవస్థలు...

ఈ మార్గంలో రైళ్ల రద్దీ ఎక్కువుగా ఉంటుంది. దీంతో గేటు పడితే భారీగా ట్రాఫిక్ జాం అవుతుంది. చాలా సమయం వేచి ఉండాల్సి వస్తుంది. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. వివిధ పనుల మీద వెళ్లాలంటే చాలా సమయం పడుతుంది. అండర్ పాస్ బ్రిడ్జి గానీ, ఫ్లై ఓవర్‌గానీ నిర్మించాలి.



## ఆర్ కృష్ణయ్య,బీద మస్తాన్ రావు కు శుభాకంక్షాలు తెలిపిన గిద్దలూరు మండల టీడీపీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్

**గిద్దలూరు డిసెంబర్ 10( డైలీ రిపోర్ట్):**తెలుగు దేశం పార్టీ తరపున (పెద్దల ) రాజ్యసభకు మంగళవారం నామినేషన్ వేసిన బీదా మస్తాన్ రావు,ఆర్ కృష్ణయ్య కి కూటమి ప్రభుత్వం తరపున శుభాకంక్షలు తెలియజేశారు గిద్దలూరు మండల తెలుగుదేశం పార్టీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్ ఈ గొప్ప అవకాశాన్ని కలుగజేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి గారికి,పవన్ కళ్యాణ్ కి, బీజేపీ పెద్దల కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య అంతటి మంచి మనిషి, సౌమ్యుడు, ఆపన్నులకు అండగ నిలిచే గుణం ,తలలో నాలుకలా అందరినీ ఆదరించే మనస్తత్వం ఉన్న ఆర్ కృష్ణయ్య కి,బీద మస్తాన్ రావు కి బొకే శాలువా తో గిద్దలూరు మండల టీడీపీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్ సన్మానించారు సీనియర్ రాజకీయవేత్త ఈ అవకాశం రావటం పట్ల రాష్ట్ర ప్రజలు హర్షించదగ్గ విషయంగా భావిస్తున్నాం అని గిద్దలూరు మండల టీడీపీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్ తెలిపారు.

## సీఎం కప్ ఆటల పోటీలను పకడ్బందీగా నిర్వహించాలి



**అనంతగిరి, డిసెంబర్10(డైలీ రిపోర్ట్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినసీఎం కప్ ఆటల పోటీలను పకడ్బందీగా నిర్వహించాలని తహశీల్దార్ హిమబిందు, ఎంపీడీవో సుష్మ,ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావు సూచించారు.మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,వ్యాయామ ఉపాధ్యాయులు,పంచాయతీ కార్యదర్శుల, మండలస్థాయి అధికారులతో ఆటల పోటీల విషయమై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 10 నుంచి 12 వరకు మండల స్థాయిలో ఈ పోటీలు ఉంటాయన్నారు.18 సంవత్సరాల లోపు బాలబాలికలు వాలీబాల్ పోటీలకు, అథ్లెటిక్స్ విభాగంలో సబ్ జూనియర్ విభాగం పోటీలకు 14 ఏళ్లు, జూనియర్ విభాగం పోటీలకు 14 నుంచి 20 సంవత్సరాల లోపు బాలబాలికలు, యువకులు దరఖాస్తుల చేసుకోవచ్చన్నారు.ఖోఖో, కబడ్డీ పోటీలకు వయోపరిమితి లేదని వివరించారు.ఆసక్తి గల క్రీడాకారులు తమ దరఖాస్తులను మొబైల్ నుంచి కూడా దరఖాస్తు చేసుకోవచ్చని వారు వివరించారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలాన్ని కబ్జా కాకుండా కాపాడాలి....

**అధికారులకు కాంగ్రెస్ పార్టీ నాయకుల వినతి...**



జోగులాంబ గద్వాల్ జిల్లా డిసెంబర్ 10:(డైలీ రిపోర్ట్): గద్వాల వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలాన్ని కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నట్టు అనేక పత్రికలలో వార్తలు వస్తున్న విషయం పట్ల స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మార్కెట్ యార్డ్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి వి.నర్సింహులు కి వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థలాన్ని కాపాడాలని వినతిపత్రం అందజేసినారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకవేళ అదే జరిగితే రైతలపక్షణ కబ్జాదారుల మీద ఎంతటి పోరాటం చేయడానికి సరితమ్మ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉన్నదని కబ్జాదారులను హెచ్చరిస్తున్నామని,గద్వాల వ్యవసాయ మార్కెట్ రైతులకు గుండెకాయ లాంటిది అలాంటి ఆక్రమణదారులు ఎంతటి వారైనా రైతుల పక్షాన యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నామని, దొంగలు దొంగలు కలిసి గట్లు పంచుకున్నట్టు గత పది సంవత్సరాల నుండి ఈ తతంగం నడుస్తూనే ఉన్నది..జిల్లా నడిబొడ్డున ఇంత తతంగం నడుస్తున్న సంబంధిత అధికారులు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు,ఈ ఆక్రమణదారులకు కొమ్ముకాస్తున్నది ఎవరు..? వారికి ముట్టిన వాటా ఎంత ఇవన్నీ గద్వాల రైతులకు తెలియాలి వ్యవసాయ మార్కెట్ కాంపౌండ్ కూలగొట్టిన ఇంతవరకు చర్యలు లేవంటే సంబంధిత అధికారులకు వాటా ముట్టిందేమోననిపిస్తుంది, మార్కెట్ అధికారులు స్పందించకపోతే రైతుల పక్షాన సరితమ్మ నాయకత్వంలో పెద్ద ఎత్తున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖరరెడ్డి,భాస్కర్ యాదవ్, డి.ఆర్.శ్రీధర్, ఖలీం, కృష్ణమూర్తి, కపత్రాల వెంకట్రాములు,నందిన్నె రాజశేఖర్,నారాయణ, వడ్డే కృష్ణ తదితరులు ఉన్నారు...

## రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని కలిసిన భీమ్ భరత్

**శంకర్పల్లి డిసెంబర్ 10:(డైలీ రిపోర్ట్):** రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని మంగళవారం చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ నగరంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ సర్కారు ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా, ప్రజాపాలన విజయోత్సవాలు విజయవంతంగా జరిగినందుకు గాను మంత్రికి భీమ్ భరత్ శుభాకాంక్షలు తెలిపారు. మొయినాబాద్, శంకర్‌పల్లి మండలాల నాయకులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.



## కార్మికుల సమస్యలు ప్రభుత్వానికి పట్టదా?

**ఇచ్చిన హామీలను అమలు చేయమంటే ..అక్రమ అరెస్టులా ?**

**అరెస్టులతో నిర్బంధాలతో కార్మికుల ఉద్యమాన్ని ఆపలేరని ప్రభుత్వం తెలుసుకోవాలి.**

**కనీస వేతనం అమలు చేయమంటే అరెస్టులా అక్రమ అరెస్టుల పట్ల సీఐటీయూ ఖండన**



**సంగారెడ్డి బ్యూరో డిసెంబర్ 10(డైలీ రిపోర్ట్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆశ వర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని శాంతియుతంగా ధర్నాకు వెళ్తున్న ఆశ వర్కర్లను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషనులకు తీసుకుపోవడం చాలా దారుణమని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి అన్నారు ఈరోజు అర్ధరాత్రి ఇండ్ల దగ్గరకు వచ్చి డోర్స్ కొట్టి నాయకులను అక్రమంగా అరెస్టు పోలీస్ స్టేషన్లో పెట్టడం ఏంటి కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు అంటే ఇదేనేమో అని అనిపిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో ఆశ, వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని కోరితే రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల చేత అర్ధరాత్రి కార్మికుల ఇళ్లల్లో వెళ్లి నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడం చాలా దారుణం అని అన్నారు ఇలాంటి అరెస్టులతో భయపడే ప్రసక్తి లేదని అన్నారు ఆశ వర్ధలకు పారితోషికం వద్దు పిక్స్ వేతనం 18 వేల రూపాయలు అమలు చేయాలని 15 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను కాంగ్రెస్ మేనిఫెస్టో పెట్టిన కనీస వేతనం 18000 రూపాయలు ఆరోగ్య కమీషనర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ హైదరాబాద్ బయలుదేరుతున్న ఆశలను కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లు నిర్బంధించడం అన్యాయమని వ్యక్తం చేశారు. ఇండ్లకు వెళ్లి అర్ధరాత్రిలో పోలీసులు అరెస్టు చేయడం దారుణమని విమర్శించారు .అరెస్టులతో నిర్బంధ లతో ఉద్యోగ కార్మికుల ఉద్యమాన్ని ఆపలేరని ప్రభుత్వం తెలుసుకోవాలని హితవు పలికారు .కెసిఆర్ పదేళ్ల పరిపాలన నిర్బంధాలతోని సాగిందని అందుకే ప్రజలు బుద్ధి చెప్పారని గుర్తు చేశారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగ కార్మికుల పక్షపాతిక వివరించాలని కోరారు. వారి శ్రమకు వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.అరెస్టు అయిన కార్మికులను భేషరతుగా తక్షణమే విడుదల చేయాలని అయినా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు.

## కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం వారి ప్రకటన...

**జిల్లాస్థాయి మరియు బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలు నెహ్రూయువ కేంద్రం....**



**అమరావతి,డిసెంబర్ 10(డైలీ రిపోర్ట్):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఫిట్ ఇండియా మూవ్మెంట్ ఆగస్టు29 2019 ప్రకారం దేశంలోని యువత అంతా ఆరోగ్యపరమైన మరియు కండరపుష్టిని కలిగి ఉండాలని శారీరక శ్రమ క్రీడలు ఆడడం ద్వారా ఆరోగ్యం కల్పించుకోవాలని ఈ ఫిట్ ఇండియా మూమెంట్ను తీసుకురావడం జరిగింది.ఈ ఫిట్ ఇండియా మూవ్మెంట్ ను పురస్కరించుకుని "స్వస్థ రాష్ట్ర- సమర్థ రాష్ట్ర" అనే థీమ్ తొ డిసెంబర్ నెలలో జిల్లాలో ఫిట్ ఇండియా క్లబ్బులు ఏర్పాటు చేసి వారి ద్వారా బ్లాక్ లెవెల్ మరియు డిస్టిక్ లెవెల్ స్పోర్ట్స్ కాంపిటీషన్స్ నిర్వహిస్తున్నామని నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువ అధికారి సుంకర రాము ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరు, విస్సన్నపేట, మైలవరం, విజయవాడ బ్లాక్స్ నందు ఈ డిసెంబర్ నెలలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ ఈవెంట్స్ మహిళలకు కబాడీ, పురుషులకు వాలీబాల్, అలాగే అథ్లెటిక్స్ రన్నింగ్ పురుషులకు విభాగం మరియు మహిళల విభాగం ,బ్యాట్మింటన్ పురుషుల విభాగం మరియు మహిళల విభాగంలో నిర్వహిస్తున్నామని సుంకర రాము అన్నారు కావున ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని ఆయా ప్రాంతాలకు సంబంధించిన 15-29 వయసులోపు క్రీడాకారులు ఫిట్ ఇండియా క్లబ్బులు ఏర్పాటు చేసుకుని నెహ్రూ యువ కేంద్రం నిర్వహించే ఈ బ్లాక్ లెవెల్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజేతలుగా నిలవాలని తదుపరి జిల్లా స్థాయి క్రీడలలో పాల్గొని విజయం సాధించాలని కోరారు మరిన్ని వివరాలకు విజయవాడ ఆటోనగర్ లక్ష్మీపతి నగర్ నెహ్రూ యువ కేంద్ర కార్యాలయం నేరుగా గాని లేదా జిల్లా యువజన అధికారి 9966 357 021 అనే నెంబర్ను సంప్రదించాలని కోరారు.

# రైల్వేకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

## కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి.

### మంత్రికి వినతి పత్రాలు అందజేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.



**దిల్లీ/ ఏలూరు, డిసెంబరు 10: (డైలీ రిపోర్ట్):** ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో రైల్వేకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు దిల్లీ రైల్ భవన్లో మంగళవారం జరిగిన సమావేశం సందర్భంగా ఎంపీ మహేష్ కుమార్ మంత్రికి వినతి పత్రాలు అందజేశారు.రెండు తెలుగు రాష్ట్రాలను కలుపుతూ గుడివాడ జంక్షన్, నూజివీడు, మధిర మీదుగా నూజివీడు పట్టణం, విస్సన్నపేట మధ్య కొత్త రైలు మార్గాన్ని మంజూరు చేయాలని, 96 కి.మీ పొడవైన ఈ లైన్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ముఖ్యమైన లింక్‌గా ఉపయోగపడుతుందని, మచిలీపట్నం పోర్ట్, ఇండియా కోల్ ఫీల్డ్స్ (నూజివీడు అసెంబ్లీలో ఓపెన్ కాస్ట్), కొత్త (ఏపీఎస్ఐఐడీసీ సెజ్ ) నుండి తలెత్తే ట్రాఫిక్ సమస్య అధిగమించడం కోసం ఈ రైల్వే లైన్ దోహదం చేస్తుందని, ఆక్వా ఫీడ్ కంపెనీలు, మామిడి మరియు మామిడి ఉత్పత్తుల ఎగుమతి, వరి తృణధాన్యాలు వంటి అనేక వ్యవసాయ ఉత్పత్తులు, చేపలు, ఆక్వా అవసరాలు వంటి ఎన్నో ప్రయోజనాలు ఉన్నందున రాబోయే సాధారణ బడ్జెట్ 2025లో కొత్త రైల్వే లైన్ మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.

**నూజివీడు రైల్వే స్టేషన్**

ఆధునీకరణలో భాగంగా ప్రయాణికుల వెయిటింగ్ రూమ్, జనరల్ వెయిటింగ్ హాల్, డిప్యూటీ ఎస్ ఎస్ గది, వెయిటింగ్ లాంజ్, ప్లాట్‌ఫారమ్ 1లో 4 ప్యాసింజర్ షెడ్లు (60ఇ8 మీటర్లు), ప్లాట్‌ఫారమ్ 2లో 4 ప్యాసింజర్ షెడ్లు (60ఇ8 మీటర్లు), ప్లాట్‌ఫారమ్- 1, 2కి ఇరువైపులా అప్రోచ్ రోడ్ (7 మీటర్లు), ప్లాట్‌ఫారమ్- 1, 2లో మరుగుదొడ్ల నిర్మాణం, ప్లాట్‌ఫారమ్‌లు- 1, 2లో లిఫ్ట్‌ల ఇన్‌స్టాలేషన్, కూర్చునే బెంచీలు, ప్లాట్‌ఫారమ్ 2లో 24 గంటల టిక్కెట్ కౌంటర్ ఏర్పాటు చేయాలని ఎంపీ విన్నవించారు. నూజివీడు ప్రాంత ప్రజలు విశాఖపట్నం, హైదరాబాద్, వంటి సుదూర ప్రాంతాలకు ప్రయాణించడానికి వీలుగా నూజివీడు రైల్వేస్టేషన్‌లో ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్ రైల్ (రైల్ నంబరు.18045 మరియు 18046)ని నిలిపివేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు. సత్తుపల్లి మీదుగా భద్రాచలం-కొవ్వూరు బ్రాడ్ గేజ్ మార్గాన్ని మంజూరు చేయాలని, 2012-13 ఆర్థిక సంవత్సరంలో 50% వ్యయ భాగస్వామ్య ప్రాతిపదికన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ రైల్వేలైన్ ప్రతిపాదించారని, రాష్ట్ర విభజన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి దోహదం చేసే ఈ రైల్వే లైన్ వల్ల విశాఖపట్నం- హైదరాబాద్‌ల మధ్య దూరం 150 కిలోమీటర్ల మేర తగ్గుతుంది, నాలుగు ఎస్సి, మూడు ఎస్టీ రిజర్వ్‌డ్ అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలకు మేలు చేకూరుస్తుందని, ఈ రైల్వే లైన్ మంజూరులో నెలకొన్న జాప్యం వల్ల ఈ ప్రాజెక్ట్ నిర్మాణ వ్యయం ప్రతి ఏటా పెరుగుతోందని, ఈ నేపథ్యంలో డిపిఆర్ సవరించడానికి ఉత్తర్వులు జారీ చేస్తూ, కొత్త రైల్వే లైన్ వేయడానికి ప్రత్యామ్నాయ పద్ధతులు పరిశీలించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. కైకలూరు మండలం పల్లెవాడ రైల్వేస్టేషన్‌లో 17269/70, 17281/82 నంబర్ గల రైళ్లకు హాల్ట్ నిలిపివేయడం వల్ల సమీప గ్రామాలైన ఆలపాడు, భుజబలపట్నం, రామవరం, నర్సపాలెం, పెంచికలమర్రు, తదితర గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా మళ్లీ హాల్ట్ పునరుద్ధరించాలని ఎంపీ అభ్యర్థించారు. ద్వారక తిరుమలకు వచ్చే భక్తుల ప్రయోజనాల దృష్ట్యా రాయగడ, తిరుపతి-కాకినాడ ప్యాసింజర్, సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌లను చేబ్రోలు రైల్వే స్టేషన్‌లో నిలపాలని, నూజివీడు రైల్వే స్టేషన్‌లో రైలు నెం. 12737-గౌతమి ఎక్స్‌ప్రెస్, 12727-గోదావరి ఎక్స్‌ప్రెస్, 12868-విశాఖపట్నం నుండి మహబూబ్ నగర్ సూపర్-ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లను హాల్ట్ చేయాలని, అత్తిలి రైల్వే స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్ మరియు పాత ప్యాసింజర్ రైళ్లను రాజమండ్రి వైపు నడపాలని, 17282-ఎన్ ఎస్ పి-జి.ఎన్.టి ఎక్స్‌ప్రెస్, రైలు నం.17269 ఎన్ ఎస్ పి-బి జెడ్ ఏ, 17270-ఎన్ ఎస్ పి ఎక్స్‌ప్రెస్ విజయవాడ జంక్షన్, గుడివాడ జంక్షన్, గుంటూరు జంక్షన్ మరియు నరసాపురం జంక్షన్ నుండి నడుస్తున్న ఈ రైళ్లను మొఖసకలవపూడిలో ఆపాలని, చేబ్రోలు రైల్వే స్టేషన్‌లోని మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, పైన పేర్కొన్న రైళ్లకు చేబ్రోలు, నూజివీడు, అత్తిలి, మొఖసకలవపూడి వద్ద హాల్ట్ అందించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంత్రిని కోరారు.

# శంకర్‌పల్లి రిత్విక్ వెంచర్ కాలనీలో తీరని బురద కష్టాలు

**శంకర్‌పల్లి డిసెంబర్ 10:(డైలీ రిపోర్ట్):** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో గల రిత్విక్ వెంచర్ కాలనీవాసులకు బురద కష్టాలు తీరడం లేదు. దీంతో కాలనీవాసులు నరకయాతన అనుభవిస్తున్నారు. నెల రోజుల క్రితం మున్సిపల్ అధికారులు కాలనీలోని రోడ్లపై మొరం వేయించారు. అయితే అది నాసిరకం కావడంతో గత రెండు రోజుల కింద కురిసిన వర్షానికి రోడ్డంతా బురదమయంగా మారింది. దీంతో కాలనీ వాసుల కష్టాలు పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లు అయింది.





# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

## శంకర్‌పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి

**శంకర్‌పల్లి డిసెంబర్ 10:(డైలీ రిపోర్ట్):** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు శంకర్‌పల్లి మండల కేంద్రంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి నాయకులు పాలాభిషేకంతో పాటు పంచామృత అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బ తీసే విధంగా తెలుగు తల్లి విగ్రహం మార్పు చేపట్టడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాలను మార్చడం అభివృద్ధికి సూచిక కాదన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం మూర?త్వమని సర్కార్ పై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మండిపడ్డారు. తెలంగాణ తల్లి విగ్రహం స్థలంలో కాంగ్రెస్ పార్టీ సంబంధించిన విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేసుకున్నారని విమర్శించారు. తెలంగాణ తల్లిని అవమానపరిచే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిందని మండిపడ్డారు. కార్యక్రమంలో మండల, మున్సిపల్ నాయకులు రాజు నాయక్, ఉపేందర్ రెడ్డి, లింగం ముదిరాజ్, విజయ్, భాస్కర్, లక్ష్మీనరసింహారెడ్డి, యాదగిరి, నరసింహారెడ్డి, శ్రీనివాస్, ఫహీం, శ్రీనివాస్, వీరేష్, జైపాల్, శేఖర్, మల్లేష్, శ్రీనివాస్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఎస్ జెడబ్ల్యూ హెచ్ఆర్ సి ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ వేడుకలు

## హాజరైన పులువురు మేధావులు, ప్రముఖులు, ప్రతినిధులు

**శంకర్‌పల్లి డిసెంబర్ 10:(డైలీ రిపోర్ట్):** సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ వేడుకలను హైదరాబాద్ కింగ్ కోటిలోని తెలంగాణా సారస్వత పరిషత్ లో తెలంగాణా రాష్ట్ర చైర్మన్ డా. లోయపల్లి నర్సింగ్ రావు, డా. మార్గం విజయ్ పటేల్ సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య




అతిథులుగా మాజీ జాతీయ ఎస్సి కమీషన్ మెంబర్ కె. రాములు, తెలంగాణా రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ చైర్మన్ బి. ఎస్. రాములు, ప్రముఖ సైకాలజిస్ట్, హిప్నో థెరపిస్ట్ డా. హిప్నో పద్మ కమలాకర్, తెలంగాణా హైకోర్టు న్యాయవాది రమేష్ కడారి హాజరయ్యారు. ఈ సందర్భంగా కె. రాములు, బి. ఎస్. రాములు మాట్లాడుతూ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మానవ హక్కుల పరిరక్షణ కోసం కుల, మతాలకు అతీతంగా అందరూ సమానులే అని భారత రాజ్యాంగ ఫలాలు అందరికీ దక్కేలా చూడాలని చేస్తున్న న్యాయ పోరాటలు చాలా గొప్పవాన్నారు. డా. హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ హక్కుల పరిరక్షణలో భాగంగా కుటుంబాల్లో చిన్న చిన్న విషయాలకు ఘర్షణలు పడుతున్నారని పేర్కొన్నారు. ఒకరినొకరు అర్థం చేసుకొని ఉంటే ఎటువంటి సమస్యలు రావు అన్నారు. కొప్పుల విజయ్ కుమార్ లాంటి వ్యక్తులు సమాజానికి చాలా అవసరం అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలన్నారు. నేషనల్ బోర్డు సభ్యులు మార్గం విజయ పటేల్, బోర్డు డైరెక్టర్ కొప్పుల రవి బాబు, హైకోర్టు అడ్వకేట్ కడారి రమేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం, అందులోని ఆర్థికల్స్, హక్కులు, బాధ్యతలు గురించి వివరించారు. అనంతరం జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్, తెలంగాణా రాష్ట్ర చైర్మన్ డా. లోయపల్లి నర్సింగ్ రావు మాట్లాడుతూ ఆర్టికల్ 14 ప్రకారం అందరూ సమానులే అని అన్నారు. సమానత్వం మన హక్కు అని పేర్కొన్నారు. అదేవిదంగా ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి ఒక్కరికీ జీవించే హక్కు ఉందన్నారు. హత్యలు, ఆత్మ హత్యలు నేరం అని అన్నారు. తమకు హక్కులు, స్వేచ్ఛ ఉన్నాయని ఇతరుల స్వేచ్ఛకు భంగం కలిగించకుండా ఉండడం మీ బాధ్యత అని గుర్తు చేశారు. అనంతరం వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి భారత్ సేవా పురస్కార్ అవార్డ్స్ అందించి, ప్రోత్సాహించారు. ఈ కార్యక్రమంలో సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ప్రధాన కార్యదర్శి మామిడాల మనోహర్, సౌత్ ఇండియా చైర్మన్ డా. జి హన్మ గౌడ్, సౌత్ ఇండియా వైస్ చైర్మన్ డా. జూపెల్లి తిరుమల రావు, డా. సంపత్ గౌడ్, తెలంగాణా రాష్ట్ర వైస్ చైర్మన్ డా. కస్తూరి లక్ష్మా రెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రటరీ బి. నవీన్ కుమార్, సెక్రటరీ దత్తాద్రి గౌడ్, షేక్ సత్తార్, రాష్ట్ర ఉమెన్ చైర్మన్ పూదరి రాజేశ్వరి, రాష్ట్ర డైరెక్టర్ మాలేపు నారాయణ, రాష్ట్ర వర్కింగ్ కమిటీ చైర్మన్ మధుకర్, రాష్ట్ర ఆర్టిఐ సెల్ చైర్మన్ కే నారాయణ తో పాటు సుమారు 300 మంది పాల్గొనడం జరిగింది.



# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ గట్టు మండల కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలి

## బిఆర్ఎస్ జిల్లా నాయకులు బండారి సునంద్

**జోగులాంబ గద్వాల్ జిల్లా డిసెంబర్ 10:(డైలీ రిపోర్ట్):** గట్టు: మండల కేంద్రంలో బిఆర్ యస్ జిల్లా నాయకులు బండారి సునంద్ మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ గట్టు మండల కేంద్రంలోని ఏర్పాటు చేయాలి అని అన్నారు.ఎందుకు అంటే ఆసియా ఖండంలోనే విద్యలో వెనుకబడింది అని అందరికి తెలుసు కాబట్టి విద్యలో గట్టు మండలలోని విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదగాలి అంటే స్థానికంగా ఉండాలి అని డిమాండ్ చేశారు.కొందరు రాజకీయ నాయకులు తమ స్వార్థం స్వలాభం కోసం కాంట్రాక్టు లో కమిషన్ లా కోసం వేరే మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలి అని కంకణం కట్టుకున్నారు.రోడ్డు రవాణా లేని అస్సలు అటవీ ప్రాంతం లో ఉన్న దగ్గర ఇంటిగ్రెట్ రెసిడెన్షియల్ స్కూల్ పెడితే విద్యార్థులు ఎలా వెళ్ళాలి అని అన్నారు.అన్ని విధాలుగా రవాణా సౌకర్యం కలిగిన గట్టు మండలములో నిర్మించాలి.కాబట్టి వేంటనే గట్టు మండల కేంద్రంలో ఏర్పాటు చేసి గట్టు మండల రుణం తీర్చుకోవాలి అని డిమాండ్ చేశారు.గట్టు మండల కేంద్రంలోని విద్యార్థులు ఎదుగుదల కొందరి ప్రజా ప్రతినిధులు కి జీర్ణించుకోలేని నాయకులు ఎందుకు అసెంబ్లీ లో ఉన్నట్టు కాబట్టి వేంటనే గట్టు మండలలోని ఏర్పాటు చేయాలి అని బండారి సునంద్ డిమాండ్ చేశారు.మంజూరు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్ట వలసి వస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమరాజు, మోజీష్, తిక్కన్న, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజాభవన్‌లో ప్రజావాణి





హైదరాబాద్ లోని తెలంగాణ ప్రజాభవన్ లో జరిగిన ప్రజావాణిలో తెలంగాణ ప్రణాళిక కమిషన్ వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నా రెడ్డిని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ రాజేష్ ఖన్నా గంగపుత్ర మర్యాదపూర్వకంగా కలిసిసాంప్రదాయ మత్యకార గంగపుత్రులు కేవలం చేపల వేటే కుల వృత్తిగా జీవనం సాగిస్తూ పేదరికంలో ఉన్న వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీలోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుటకు ఐదు లక్షల ప్రభుత్వ ఆర్థిక సహాయము అందించగలరని తెలంగాణ ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ కు వినతి పత్రము అందించగలరని వినతి పత్రము అందించినట్లు తెలిపారు.

**డైలీ రిపోర్ట్ తెలంగాణ డిసెంబర్ 10:** తెలంగాణ ప్రణాళిక కమిషన్ వైస్ చైర్మన్ ప్రజావాణి ఇన్చార్జి డాక్టర్ చిన్నారెడ్డిని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర మర్యాదపుర్వకంగా కలిసి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీలోని నిరుపేదలైన గంగపుత్రులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుటకు ప్రభుత్వము నుండి ఆర్థిక సహాయం అందించాలని వినతి పత్రం అందించిన తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర

# శంకర్‌పల్లిలో సీఎం కప్ - 2024 క్రీడా పోటీలను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్

**శంకర్‌పల్లి డిసెంబర్ 10:(డైలీ రిపోర్ట్):** రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ - 2024 క్రీడా పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. శంకర్‌పల్లి మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం క్రీడలను మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ క్రీడలకు కాంగ్రెస్ సర్కారు ప్రోత్సాహం అందజేస్తుందని అన్నారు. క్రీడలు శరీర దారుఢ్యానికి ఎంతో దోహద పడతాయని అన్నారు. యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేందర్, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఇన్చార్జి ఎంపీడీవో గిరిరాజు, ఎంఈఓ అక్బర్, వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, క్రైమ్ ఎస్ఐ సత్యనారాయణ, మేనేజర్ అంజనీ కుమార్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707